

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాళికానగర్‌లో నవరాత్రి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు, గనుల శాఖ మంత్రి పి.మహేందర్ రెడ్డి, బొమ్మరాస్‌పేట జడ్పీటీసీ అరుణ, స్థానిక కార్పొరేటర్ సాగర్ గౌడ్ తదితరులు.
*– సిటీబ్యూరో, అక్టోబర్ 22 నమస్తే తెలంగాణ*



బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘం రాజేంద్రనగర్ అధ్యక్షుడు నరేశ్‌కు నియమకపత్రాన్ని అందజేస్తున్న రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

## రాజేంద్రనగర్‌లో బీసీల ఐక్యతకు కృషి చేస్తా

బండ్లగూడ, అక్టోబర్ 22: రాజేంద్రనగర్‌లో బీసీల ఐక్యతకు కృషి చేస్తామని నూతనంగా నియమితులైన అంతరం నరేశ్ తెలిపారు. ఆదివారం రాజేంద్రనగర్ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘం అధ్యక్షుడిగా అంతరం నరేశ్‌ను నియమించి.. నియమకపత్రాన్ని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో అశోక్‌గౌడ్, రాజు యాదవ్, ఫయాజ్, ప్రవీణ్, భాస్కర్, తదితరులు ఉన్నారు.



దసరా పండుగ సందర్భంగా బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్ పరిధిలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు నిత్యావసర సరుకులతో పాటు బట్టలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్. *– బండ్లగూడ, అక్టోబర్ 22*

## శంషాబాద్‌లో గంజాయి పట్టివేత

- ఒడిశా నుంచి బెంగళూరు తరలింపు
- తొండుపల్లి వద్ద నిందితుల అరెస్టు, గంజాయి స్వాధీనం

శంషాబాద్ రూరల్, అక్టోబర్ 22: శంషాబాద్‌లో ఆదివారం భారీ ఎత్తున గంజాయి స్వాధీనం చేసుకున్నారు. శంషాబాద్ రూరల్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. శంషాబాద్ రూరల్, ఎస్‌వోటీ పోలీసులు కలిసి ఆదివారం హైదరాబాద్– బెంగళూరు జాతీయ రహదారి తొండుపల్లి వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు. ఓ వాహనంలో తరలిస్తున్న రూ.29లక్షల విలువజేసే 102 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు నిందితులను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. అరెస్టు చేసిన ముగ్గురు నిందితులను రిమాండ్‌కు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తునారు.



నార్సింగి మున్సిపాలిటీ ఖానాపూర్ గ్రామం, మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపూర్ టౌన్‌షిప్‌లో సద్దుల బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు బతుకమ్మ పాటలతో అందరిని ఆకట్టుకుని ఆడిపాడారు. *– మణికొండ, అక్టోబర్ 22*



మణికొండ టీఎన్‌జీవోస్ కాలనీలో బతుకమ్మ ఉత్సవాల్లో మహిళలు.
– మణికొండ, అక్టోబర్ 22





నర్కూడ గ్రామంలో చైతన్యయత్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు.
– శంషాబాద్ రూరల్, అక్టోబర్ 22



తీరొక్క పూలతో బతుకమ్మను తయారు చేసిన చిన్నారులు.
– మణికొండ, అక్టోబర్ 22



















